# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people


శనివారం 27, జూన్ 2026 సంపుటి :03 సంచిక :134 పేజీలు :05 వెల ₹5


## జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌గా వెంకన్న

### అదనపు బాధ్యతల నుంచి కలెక్టర్ రిలీవ్



అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం హెచ్ఎండీఏలో కోర్ అర్బన్ రీజియన్, మెట్రో రైల్ విభాగం జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న టి వెంకన్న ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ నియమించింది. ఈ మేరకు ఇప్పటి వరకు జీడబ్ల్యూఎంసీ మున్సిపల్ కమిషనర్ పదవికి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిని ఆ బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన కమిషనర్ టి వెంకన్న త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. వెంకన్న స్వస్థలం మహబూబాబాద్ జిల్లా మరిపెడ. 2007లో గ్రూప్–1 అధికారిగా మున్సిపల్ కమిషనర్ గా ఎంపిక య్యారు. ఇప్పటివరకు జీడబ్ల్యూఎంసీ కమిషనర్ గా ఐఏఎస్ అధికారులను నియమించిన ప్రభుత్వం తాజాగా గ్రూప్ –1 అధికారిని నియమించటం చర్చ నీయమైంది.



# ఇసుక క్వారీల్లో దోపిడీ దందా..

- ఒక్కో లారీకి రూ.2,300 గుంజుతున్న నిర్వాహకులు
- నిబంధనలు పాతరేసి.. ఇష్టారాజ్యంగా వసూళ్లు
- రూ.1,000తో మొదలై రూ.2,300కి చేరిన లోడింగ్ ఛార్జీలు

02

- లారీ బయటపడే సరికి రూ.4 వేల ఖర్చు
- ఇసుక లారీ ఓనర్లకు చుక్కలు.. అడిగితే బెదిరింపులు
- టీజీఎండీసీ అధికారుల నో రెస్పాన్స్..
- క్వారీ నిర్వాహకుల ఫుల్ అడ్వాంటేజ్

ఇసుక క్వారీల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. స్టాక్ యార్డుల వద్ద ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. అందినకాడికి దోచుకోవటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. లోడింగ్ చార్జీల పేరుతో ఇసుక లారీల ఓనర్ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక్కో లారీ నుంచి బలవంతంగా రూ.2,300 చొప్పున లోడింగ్ చార్జీలను గుంజుతున్నారు. అడ్డుకోవాల్సిన టిజిఎండిసి అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. తమ స్వప్రయోజనాల కోసం ఇసుక క్వారీల నిర్వాహకులకు సహకరిస్తున్నారు. దీంతో ఇసుక క్వారీల్లో దోపిడి రోజు రోజుకి పెరిగిపోతుంది. ప్రస్తుతం పని చేస్తున్న భూపాలపల్లి జిల్లాలోని బెగ్లూర్, పలుగుల, కన్నెపల్లి, పుస్కుపల్లి ఇసుక క్వారీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తమ దారి రహదారి అనే రీతిలో ఇక్కడి క్వారీల నిర్వహకులు ఇల్లీగల్ కలెక్షన్ దందా కొనసాగిస్తున్నారు.

- అక్షరదర్బార్, హనుమకొండ



## ఓటు హక్కును పరిరక్షించుకోవాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకున్న నాయిని

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యుల ఓటరు వివరాల ఎన్యూమరేషన్ ప్రక్రియ శుక్రవారం విజయ వంతంగా పూర్తయింది. బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్నికల అధికారులు ఈ ప్రక్రియను నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను అధికారులు సేకరించి, రికార్డుల్లో నమోదు చేశారు. ఈ ఎన్యూమరేషన్ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, ఎంఆర్ఓ రవీందర్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ (ఎన్నికలు) విఠలేశ్వర్, ఆర్ఐ దశరథ్ రామ్ రెడ్డి, స్థానిక బీఎల్‌వో సరస్వతి తదితరులు పాల్గొని అవసర మైన వివరాలను నమోదు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ఓటర్లం దరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని, తమ వివరా లను సక్రమంగా నమోదు చేయించుకోవడం ద్వారా ఓటు హక్కును పరిరక్షిం చుకోవాలని పిలుపుని చ్చారు.

# ఓ-సిటీలో కుడా ప్లాట్ల వేలం

- 39 రెసిడెన్షియల్ ప్లాట్లు విక్రయం
- గజానికి గరిష్ఠంగా రూ.75 వేల ధర నమోదు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్‌లోని ఓ–సిటీ టౌన్‌షిప్‌లో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో శుక్రవారం రెసిడెన్షియల్ ప్లాట్ల బహిరంగ వేలం జరిగింది. ఈ వేలంలో హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయి, పాల్గొని వేలం ప్రక్రియను పర్యవేక్షించారు. మొత్తం 45 రెసిడెన్షియల్ ప్లాట్లను వేలానికి ఉంచగా, వాటిలో 39 ప్లాట్లు విక్రయమయ్యాయి. వేలంలో గజానికి గరిష్ఠంగా రూ.75,000 ధర నమోదు అయింది. ప్లాట్లకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస (అప్‌సెట్) ధర గజానికి రూ.48,000గా ఉండగా, అన్ని ప్లాట్లు ఆ ధర కంటే అధిక ధరకే విక్రయమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, కుడా అభివృద్ధి చేస్తున్న లేఅవుట్లకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. నాణ్యమైన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన ప్లాట్లకు మంచి డిమాండ్ ఉండటం నగర అభివృద్ధికి సానుకూల సంకేతమని పేర్కొన్నారు. వేలం ప్రక్రియను కుడా అధికారులు సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావులు నిర్వహించగా పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన సీఐ సూర్యప్రకాశ్

అక్షరదర్బార్, ములుగు: నూతనంగా ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్గా నియమితులైన జీడీ సూర్యప్రకాశ్ శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామ్‌నాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జీడీ సూర్యప్రకాశ్ 2012 బ్యాచ్ కు చెందిన అధికారి. మొదటి పోస్టింగ్ ఏడుల్ల బయ్యారంలో చేపట్టగా, అనంతరం వేలేరు, కమలాపూర్, ఇచ్చోడ (ఆదిలాబాద్) ప్రాంతాల్లో ఎస్ఐగా సేవలందించారు. అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది ములుగు జిల్లా ఇంటెలిజెన్స్ సీఐగా , భూపాలపల్లి స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్, వర్ధన్నపేట సీఐ, గూడూరు సీఐగా విధులు నిర్వహించారు. ఇటీవల గూడూరు నుంచి బదిలీపై ఏటూరునాగారం సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తనపై ఉంచిన నమ్మకానికి ఉన్నతాధికారులకు సూర్యప్రకాశ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.



# ఇసుక క్వారీల్లో ‘దోపిడీ’ దందా..

- ఒక్కో లారీకి రూ.2,300 గుంజుతున్న నిర్వాహకులు
- నిబంధనలు పాతరేసి.. ఇష్టారాజ్యంగా వసూళ్లు
- రూ.1,000తో మొదలై రూ.2,300కి చేరిన లోడింగ్ ఛార్జీలు
- లారీ బయటపడే సరికి రూ.4 వేల ఖర్చు
- ఇసుక లారీ ఓనర్లకు చుక్కలు.. అడిగితే బెదిరింపులు
- టీజీఎండీసీ అధికారుల నో రెస్పాన్స్.. క్వారీ నిర్వాహకుల ఫుల్ అడ్వాంటేజ్



అక్షరదర్బార్, హనుమకొండ : ఇసుక క్వారీల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. స్టాక్ యార్డుల వద్ద ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. అందినకాడికి దోచుకోవటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. లోడింగ్ చార్జీల పేరుతో ఇసుక లారీల ఓనర్ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక్కో లారీ నుంచి బలవంతంగా రూ.2,300 చొప్పున లోడింగ్ చార్జీలను గుంజుతున్నారు. అడ్డుకోవాల్సిన టిజిఎండిసి అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. తమ స్వప్రయోజనాల కోసం ఇసుక క్వారీల నిర్వాహకులకు సహకరిస్తున్నారు. దీంతో ఇసుక క్వారీల్లో దోపిడి రోజు రోజుకి పెరిగిపోతుంది. ప్రస్తుతం పని చేస్తున్న భూపాలపల్లి జిల్లాలోని బెగ్లూర్, పలుగుల, కన్నెపల్లి, పుస్కుపల్లి ఇసుక క్వారీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తమ దారి రహదారి అనే రీతిలో ఇక్కడి క్వారీల నిర్వహకులు ఇల్లీగల్ కలెక్షన్ దందా కొనసాగిస్తున్నారు.

### పెరుగుతున్న వసూళ్ల దందా

ఇసుక క్వారీల్లో నిర్వాహకులు లారీల ఓనర్ల నుంచి అక్రమ వసూళ్లను రోజురోజుకి పెంచుతున్నారు. లారీల ఓనర్లు నిబంధనల ప్రకారం ఆన్లైన్ ద్వారా ఇసుక క్వాంటిటీకి చెల్లింపులు జరిపి పేమెంట్ స్లిప్పులతో ఇసుక కోసం లారీలతో క్వారీల వద్దకు చేరుకుంటున్నారు. అయితే క్వారీల్లో ఇసుకను ఉచితంగా లారీల్లో లోడ్ చేయాల్సిన ఆయా క్వారీ నిర్వాహకులు అక్రమ వసూళ్లకు తెగబడుతున్నారు. ఒక్కో లారీలో జేసీబీతో ఇసుక లోడ్ చేసినందుకు రూ.వెయ్యితో వసూళ్ల పర్వం మొదలైంది. ఆ తర్వాత క్రమేణా ఈ వసూళ్లు రూ.1200, రూ.1500, రూ.1800, రూ.2000కు చేరుకొని ఇప్పుడు రూ.2300 వరకు వచ్చింది. ఒక్కోలారీకి రూ.2300 చొప్పున ఇస్తేనే ఇసుక క్వారీల్లో లోడింగ్ జరుగుతుంది. ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించిన వారి లారీలను లోడ్ చేయకుండా క్వారీల నిర్వాహకులు పక్కన పెడుతున్నారు. అంతేకాదు లోడింగ్ చార్జీలు ఒక్కో లారీకి రూ.2300 ఇస్తారా, లేక ఇక్కడే ఉండిపోతారా అని బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో లారీ క్వారీలో ఆగిపోతే ఆర్థిక భారం పడుతుందని లారీల ఓనర్లు క్వారీల నిర్వాహకుల డిమాండ్ మేరకు లోడింగ్ చార్జీలను సమర్పించుకుంటున్నారు. ఈ చార్జీలతో పాటు లేబర్, కాంటా, సీరియల్ ఇలా అదనపు చెల్లింపులతో ఒక్కో లారీ ఇసుక లోడ్ చేసుకొని క్వారీ నుంచి బయటకు వచ్చే సరికి రూ.4000కుపైగా ఖర్చు వస్తుందని లారీల ఓనర్లు ఆవేదన చెందుతున్నారు. ఇదంతా ఓపెన్ గానే జరుగుతున్నప్పటికీ ఆయా క్వారీలో విధులు నిర్వహించే టీజీఎండీసీ ఉద్యోగులు తప్పదన్నట్లు వ్యవహరిస్తున్నారు.

### నో రెస్పాన్స్

లారీల ఓనర్లు ఇసుక క్వాంటిటీ కోసం ఆన్లైన్ ద్వారా చెల్లింపులు జరిపి పొందే పేమెంట్ స్లిప్పుపై టీజీఎండీసీ ఎంప్లాయ్ పేరు, ఫోన్ నెంబరు ఉంటుంది. అయితే ఆయా క్వారీలోని స్టాక్ యాడ్ లో దొడ్డు ఇసుక ఉందా?, సన్న ఇసుక ఉందా?, లోడింగ్ జరుగుతుందా? లేదా? అనేది తెలుసుకుందామని పేమెంట్ స్లిప్పుపై ఉన్న టీజీఎండీసీ ఎంప్లాయ్ ఫోన్ నెంబర్ కు కాల్ చేస్తే నో రెస్పాన్స్ అని, కవరేజ్ ఏరియాలో, అందుబాటులో లేదని, లేదా రింగ్ అయినా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని లారీల ఓనర్లు చెప్తున్నారు. కావాలనే టీజీఎండీసీ ఎంప్లాయిస్ స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. టీజీఎండీసీ ఎంప్లాయిస్ స్పందించకపోవడం, ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం వల్ల క్వారీల నిర్వహకుల అక్రమాలనూ ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి అని, చివరకు టీజీఎండీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ కు కాల్ చేసినా ఫోన్ అందుబాటులో లేరనే సమాధానమే వస్తోందని వాపోతున్నారు.

# ‘2కె రన్’కు విశేష స్పందన

- పరుగును ప్రారంభించిన సీపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు
- 'ఐ యామ్ యాంటీ డ్రగ్స్ సోల్జర్' అంటూ యువత ప్రతిజ్ఞ



అక్షరదర్బార్, హనుమకొండ: మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత, విద్యార్థులు ముందుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రై సిటీ పరిధిలోని యువత, విద్యార్థులతో భారీ ‘2కె రన్’ నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వరకు సాగిన ఈ పరుగును పోలీస్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, కుడా చైర్మన్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ పరుగులో ప్రతిభ కనబరిచిన యువతకు ముఖ్య అతిథులు పతకాలు, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల మహమ్మారి పెద్ద సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

### అవగాహనతోనే డ్రగ్స్ నిర్మూలన

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, మత్తు పదార్థాల నియంత్రణకై 'ఈగల్ ఫోర్స్' విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.

– "ఐ యామ్ యాంటీ డ్రగ్స్ సోల్జర్"

అనంతరం ఈ పరుగులో పాల్గొన్న యువత, విద్యార్థులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా 'సైనికుడిలా పనిచేస్తాం' అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్యశారద, టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డీసీపీలు దార కవిత, అంకిత్‌కుమార్, అడిషనల్ కలెక్టర్ సంధ్యతో పాటు అడిషినల్ డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.